# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 29, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -28- మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


శాంతి చర్చలు జరిగినా రష్యా దాడులు

## కొనసాగిస్తుందని మండిపడ్డ జెలెన్ స్కీ




- మూడు రోజుల్లో 900 లకుపైగా రష్యా డ్రోన్ల దాడి జరిగిందన్న జెలెన్ స్కీ
- రష్యా కట్టడికి అమెరికా, యూరప్‌లు కఠిన ఆంక్షలు విధించాలని వినతి

'ట్రంప్ యాప్' స్కాం చిన్నదేం కాదు...

## 200 మందికి పైగా బాధితులు!

ట్రంప్ పేరుతో నకిలీ యాప్ సృష్టించి భారీ మోసం



ఏఐ వీడియోలు, ఫోటోలతో పెట్టుబడిదారులను ఆకర్షించిన కేటుగాళ్లు

కర్ణాటకలో 200 మంది నుంచి రూ.2 కోట్లు వసూలు

## భారత్ తో చర్చలకు మేం సిద్ధం.. పాక్ ప్రధాని ప్రతిపాదన


2లో




ఇరాన్ అధ్యక్షుడితో సమావేశం అనంతరం షరీఫ్ ప్రకటన



## పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం..

### తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు

ఆయా జిల్లాల్లో ఎల్లో హెచ్చరికలు జారీ

హైదరాబాద్: పశ్చిమ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఇవాళ్టి నుంచి మూడు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్‌తో పాటు రాజన్న సిరిసిల్ల, మిగతా..2లో




## నిర్మల్ జిల్లా కలెక్టర్‌పై మంత్రి సీతక్క ఆగ్రహం..

- నాయక్ పోడులు అంటే నిర్మల్ జిల్లా కలెక్టర్ కు తెలియకపోవడం బాధాకరం
- అధికారిగా ఉన్నప్పుడు వాళ్లు అన్ని తెలుసుకోవాలి
- ఏ కులం, ఏ రిజర్వేషన్ వస్తదో తెలియకపోవడం వారి తప్పు..

# తెదేపా అంటే ఒక బ్రాండ్

- ★ పీక కోస్తున్నా జై తెలుగుదేశం అన్నాడు.. ఆయనే స్ఫూర్తి
- ★ దేవునికడపలో జరుగుతున్న ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది
- ★ రాజకీయాల్లో విలువలు తెచ్చిన ఏకైక పార్టీ..
- ★ ఉమ్మడి కడప జిల్లాలో పదింటికి 7 స్థానాలు గెలిచాం
- ★ ఈసారి ఇంకొంచెం కష్టపడి పదికి పది గెలవాలి
- ★ ఇక పెద్ద నోట్ల అవసరం లేదు: సీఎం చంద్రబాబు
- ★ దేశంలో పెద్ద నోట్లన్నీ రద్దు చేయాలని సూచన
- ★ అవినీతిని తగ్గించేందుకు ఇదో మార్గమని వెల్లడి




కడప: దేవునికడపలో జరుగుతున్న ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోందని తెదేపా అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ మహానాడు దశ దిశ నిర్దేశిస్తుందని తెలిపారు. కడపలో మహానాడు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ. "కడప గడ్డపై తొలిసారి మహానాడు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఈ మహానాడు చరిత్ర సృష్టిస్తుంది. ఉమ్మడి కడప జిల్లాలో పదింటికి 7 స్థానాలు గెలిచాం. ఈసారి ఇంకొంచెం కష్టపడి పదికి పది గెలవాలి. 2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. మిగతా..2లో




## థియేటర్లలో ధరల నియంత్రణకు చర్యలు.. బంద్ వెనుక శక్తులేమిటో విచారించాలి

### డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో సినిమాహాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. తాజాగా సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్.. సినిమాలు హాళ్ల మిగతా..2లో

## పార్టీ భవిష్యత్తు కోసం ఆరు కీలక శాసనాలను ప్రతిపాదించిన నారా లోకేశ్



కడప: "కాలం మారుతోంది... ప్రజల అవసరాలు మారుతున్నాయి... వారి ఆలోచన విధానం కూడా మారుతోంది... పార్టీ మూల సిద్ధాంతం స్ఫూర్తితో ప్రస్తుత ప్రజా అవసరాలకు అనుగుణంగా కీలక విధానపరమైన మార్పులు తీసుకురావాలి" అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీనికోసం ఆరు ధర్మసూత్రాలను తాను ప్రతిపాదిస్తున్నానని పేర్కొన్నారు. "అన్న ఎన్టీఆర్ హయాంలో ఆత్మాభిమానం నినాదం నియంతృత్వాన్ని తరిమేసింది. చంద్రబాబు హయాంలో ఆత్మవిశ్వాసం అనే నినాదం తెలుగు ప్రజల భవిష్యత్తుకు పునాది పడింది. ఇప్పుడు ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ... మిగతా..2లో

## వన మహోత్సవం సామాజిక ఉద్యమంగా నిర్వహించాలి

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతుంది



హైదరాబాద్: 2025 సంవత్సర వన మహోత్సవం కార్యక్రమాన్ని సామాజిక ఉద్యమంగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని మరింత విస్తరింప చేయాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మొక్కలు పెంచే కార్యక్రమాన్ని వన మహోత్సవం పేరిట చేపడుతుంది. ఈ ఏడాది అందుకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర మిగతా..2లో

## ప్రపంచానికి 'సిందూర్' ప్రాముఖ్యత తెలిసింది

ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి భారతీయ సిందూరం ప్రాముఖ్యతను చాటామన్న అమిత్ షా



పాక్ ఉగ్రస్థావరాలపై దాడులతో దేశం గర్వపడేలా చేశామని వ్యాఖ్య

మోదీ వల్లే ఇది సాధ్యమైందని, శాంతికి భంగం కలిగించేవారు బాధతో మూలుగుతున్నారని వెల్లడి

ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారతీయ మహిళల నుదుటిన వెలిగే సిందూరం యొక్క ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలియజేశామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ దేశ ప్రతిష్ఠను మిగతా..2లో

## మంత్రి పదవులకు పోటాపోటీ..

# 30న ఖరారు..?

- ➤ పీసీసీ కార్యవర్గం, మంత్రివర్గ విస్తరణపై నిర్ణయాలు వాయిదా
- ➤ ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే అందుబాటులో లేనందువల్లే..
- ➤ నలుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలకు కార్యవర్గంలో చోటు!
- ➤ ఒక ఎంపీకి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కే అవకాశం




హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం ఎంపిక ఈ నెల 30కి వాయిదా పడ్డాయి. వాస్తవానికి సోమవారమే ఈ రెండింటికీ నేతల పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారుచేయాల్సి ఉంది. దీనిపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఆది, సోమవారాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక చర్చలు జరిపారు. రాహుల్‌గాంధీతో మహేశ్‌కుమార్‌గౌడ్ భేటీ అయ్యారు. కానీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సోమవారం ఢిల్లీలో అందుబాటులో లేనందున ఎంపిక నిర్ణయాన్ని 30కి వాయిదా వేసినట్లు తెలుస్తోంది. ఖర్గేతో ఈ నెల 30న సమావేశం ఉంటుందని.. ఆ రోజున మళ్లీ ఢిల్లీకి రావాలని సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లకు అధిష్ఠానం సూచించినట్లు తెలిసింది. అదే రోజు మంత్రివర్గం, పీసీసీ కార్యవర్గ నేతల పేర్లను ఖరారు చేయనున్నట్లు మిగతా..2లో

## పాకిస్థాన్‌ను హెచ్చరిస్తూనే.. సర్దార్ పటేల్‌ను గుర్తు చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ

- సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదన్న ప్రధాని
- ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోందని మోదీ వ్యాఖ్య
- పాక్‌లో ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారని ఆరోపణ
- శాంతిని కోరుకుంటాం, కానీ పరోక్ష యుద్ధంతో వస్తే సహించబోమని స్పష్టీకరణ



ఢిల్లీ: దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు. "ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మిగతా..2లో

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

బుధవారం -28 -మే-2025

## కరోనా పై అప్రమత్తంగా ఉండాలి మాస్క్ ధరించాలి



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కరోనాపై అవగాహన కోసం ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నటువంటి డాక్టర్ వారి సిబ్బందిని కరోనా మహమ్మారి దరి చేరకుండా ఉండాలంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు ముఖ్యంగా డిస్టెన్స్ పాటించాలి చేతులు శుభ్రం చేసుకోవాలి మాస్క్ ధరించాలి జలుబు తుమ్ములు దగ్గు వస్తే సరైన సమయంలో డాక్టర్ని సంప్రదించాలి వారి సూచనలు పాటించాలి పరిశుభ్రమైన నీరు ఆహారం తీసుకోవాలని సూచనలు చేశారు కోవిడ్ సెకండ్ వేరియంట్ ప్రస్తుతము చాలా తక్కువ ఉన్నందున భయపడవలసిన పనిలేదని అయినప్పటికీ కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వ్యాధి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకొని డాక్టర్ను సంప్రదించి కరోనా వ్యాప్తి చెందకుండా చూడాలని కరోనాకి తగ్గట్టుగా ప్రతి గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు అన్ని విధాలుగా హెల్త్ వర్కర్స్ అవగాహన కల్పించి కరోనా మహమ్మారి దరిచేరకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నట్లు తెలియపరిచారు కరోనా పై అవగాహన కోసం జనం రిపోర్టర్ అడిగిన వాటికి వివరణ ఇచ్చి ప్రజలకు తగు సూచనలు చేయడం జరిగింది డాక్టర్ పి ప్రవీణ దీప్తి మెడికల్ ఆఫీసర్ మేడ వసంతరావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పుసులూరు శీను హెల్త్ సూపర్వైజర్ కె వి జి దేవి హెల్త్ సూపర్వైజర్ పాల్గొని కరోనా పై తగు జాగ్రత్తలు తెలియజేయడం జరిగినది

## చర్చలు సఫలం
## సి ఎచ్ ఓల సమ్మె విరమణ జిల్లా ఉపాధ్యక్షురాలు జి. వనజ




గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లాలో నిరవధిక సమ్మె చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సోమవారం నుంచి విధులకు హాజరయ్యారు వారు గుంటూరు జిల్లా వైద్యాధికారిబిబిబికె విజయలక్ష్మిబినిబిబికలిసి సమ్మె విరమించి మళ్లీ విధుల్లో చేరుతున్నట్లు ఉపాధ్యక్షురాలు జి వనజ తెలిపారు మరియు ట్రెజరర్ సంధ్య మాట్లాడుతూ సమ్మె కాలంలో సిహెచ్ ఓ లకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ ఎన్ జి జి ఓ ప్రతినిధులుకి,సి ఐ టి.యూ ప్రతినిధులకు,నర్సింగ్ స్ట్రగుల్ కమిటీ అధ్యక్షులకు ,ఐ,డి .ఈ ఏ అధ్యక్షులకు లకు, మీడియా మిత్రులకు గుంటూరు జిల్లా అధ్యక్షులు టీ.ప్రవల్లిక,జనరల్ సెక్రెటరీ లింగరాజు తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.. దీనిలో సిహెచ్ శోభారాణి, సిహెచ్ ఓ శివ సాయి తదితరులు పాల్గొన్నారు...

## డ్రైవర్ జితేంద్ర కి రావలసిన వేతనం ఇప్పించిన
## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



మేడ్చల్ నియోజకవర్గంలోని ( జనం రిపోర్టర్ ) : పూడూరు లో" బాలాజీ ట్రాన్స్ పోర్ట్"లో జితేంద్ర అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా డీసీఎం డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది... కొన్ని అనివార్య కారణాల వల్ల ఓనర్ హర్షవర్ధన్ డ్రైవర్ జితేంద్ర నీ డ్యూటీ లో నుంచి తీసివేయడం జరిగింది... "బాలాజీ ట్రాన్స్ పోర్ట్" లో ఓనర్ హర్షవర్ధన్, జనవరి,ఫిబ్రవరి రెండు నెలల మొత్తం వేతనం 45 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా అవి ఇవ్వకుండా డ్రైవర్ జితేంద్ర ని ఇబ్బంది పెడుతూ రావలసిన మొత్తం వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ జితేంద్ర కి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన రవి హుటాహుటిన బాలాజీ ట్రాన్స్ పోర్ట్ ఓనర్ హర్షవర్ధన్ దగ్గరికి వెళ్లి అతని తో మాట్లాడి జితేంద్ర కి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి రావలసిన వేత్తనం జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేత్తనం మొత్తం 45 వేల రూపాయలు. డ్రైవర్ జితేంద్ర కి ఇప్పించడం జరిగింది... డ్రైవర్ జితేంద్ర, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో... అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల
## సంస్మరణ సభను విజయవంతం చేయండి .మల్లెల





పొన్నూరు మే 27. జనం రిపోర్టర్: ఈనెల 29న గుంటూరులో జరుగు దైవజనుడు డాక్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభను విజయవంతం చేయాలని మంగళవారం వట్టిచెరుకూరు మండలంలోని పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ సింగ్ , పద్మారావు , డానియల్ ను క్రైస్తవ సేవా సంఘం జేఏసీ నాయకులు మల్లెల రాజు కలిసి ఆహ్వానించారు. అలానే 29వ తారీకు జరుగు సంస్మరణ సభకు నంద్యాల క్రిస్టియన్ జేఏసీ పాస్టర్ జానయ్య ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించారు. క్రిస్టియన్ మైనార్టీ వర్గాలపై రాష్ట్రంలో జరుగుతున్న అత్యా రాజకీయాలకు బలైన డాక్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభకు అందరూ ఆహ్వానితులేనని క్రైస్తవ సేవా జేఏసీ నాయకులు మల్లెల రాజు పిలుపునిచ్చారు.

## సరస్వతీ పుష్కరాల ముగింపు
## కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 37.మంగళవారం రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించబడిన సరస్వతీ పుష్కరాల ముగింపు కార్యక్రమంలో భాగంగా జరిగిన హారతి ఉత్సవంలో పాల్గొన్నారు.ఈ పర్వదినానికి ప్రత్యేకంగా ఏర్పాటైన కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు , ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ , ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ , భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ , జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.పుష్కరాల సందర్భంగా జరిగిన ముగింపు



హారతిలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై దైవ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నదీ తీర ప్రాంతంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించినందుకు అధికారులు, వాలంటీర్ల సేవలను నాయకులు ప్రశంసించారు.ఈ కార్యక్రమం అన్ని వర్గాల నుండి విశేషంగా ఆదరణ పొందింది. భక్తుల భద్రత, ఏర్పాట్ల పరిశుభ్రత, ఆనవాళ్ల నిర్వహణలో అధికారులు అద్భుతంగా పనిని నిర్వహించినట్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.



రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్పొరేషన్ అధ్యక్షులు తాజా మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్, తాజా మాజీ కార్పొరేటర్ ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, గాజుల కిరణ్, తదితరులు ఉన్నారు.

## సేవా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు
## అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ జిల్లా పరిధిలో వివిధ మండలాల కేంద్రంలో మంగళవారంప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆసుపత్రి నిర్వహణ, మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై వైద్య అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆసుపత్రి నిర్వహణ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వం ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు సౌకర్యవంతంగా ఉండేలా కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోజులకు



ఆలా అధికంగా ఉండే విధంగా ఆవరణలో మంచి మొక్కలతో సుందరీకరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి బ్లాక్ లో అందుబాటులో ఉండే వివిధ విభాగాల వైద్యుల వివరాలు ఉండే విధంగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారుల సూచించారు. చిన్న చిన్న సమస్యలతో రోగులకు అసౌకర్యం కల్పించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో కావలసిన సౌకర్యాలపై ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో బ్లాక్ ల వారీగా ప్రతి గదికి (సంఖ్య) నంబరింగ్ చేయాలని కలెక్టర్ అధికారులు సూచించారు. ఆస్పత్రుల్లో గోడల పైన పోస్టర్లను ప్రదర్శించకుండా ఆసుపత్రి ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల సూచించారు. పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న మార్చురీ (శవాల గది) ని విస్తీర్ణం చేసి మరమ్మత్తు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్ ను ఆదేశించారు. ఏరియా ఆసుపత్రికి పూర్తిగా శుభ్రం చేసి వైట్ వాష్ చేయించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలోని పరిసరాలను అదేవిధంగా వివిధ విభాగాల గదులను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ తో పాటు వైద్య కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామచందర్ రావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనంద్, వైద్య అధికారులు ఉన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 29న తాండూరులో నిర్వహించే జాబ్ మేళాను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ మే 27 (జనం రిపోర్టర్ ) వికారాబాద్కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మంగళవారం ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళా పై తాండూరు శాసన సభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి తో కలిసి జిల్లా అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సదుద్దేశంతో ఉపాధి కల్పన మరియు మార్కెటింగ్ మిషన్ (ఇజీఎంఎం) ఆధ్వర్యంలో మెగా



జాబ్ మేళా ను నిర్వహించడం జరుగుతుందన్నారు. 52 పారిశ్రామిక రంగాల్లో 11 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 29న తాండూర్ లో నిర్వహించే జాబ్ మేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాబ్ మేళాకు విచ్చేసే నిరుద్యోగులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. తాండూరు శాసన సభ్యులు బి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంకల్పం మేరకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో తాండూర్ లోని వినాయక కన్వెన్షన్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల నిరుద్యోగ యువతకు సమాచారాన్ని చేర వేసేందుకు అధికారుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఇలాంటి జాబ్ మేళాల ద్వారా మంచి అవకాశాలు కల్పించే వారమవుతామని ఆయన అన్నారు. జాబ్ మేళాలో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా స్టాళ్లను ఏర్పాటు చేసి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఇజీఎంఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణన్, జెడిఎం సతీష్, తాండూర్ సిడిపిఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంపీడీవోలు, ఎంపిఓలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ
## కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు...




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే. మంగళవారం ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఈడిసి మిలీనియం హాల్లో పిఎఫ్ పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సదస్సులో కరీంనగర్ పిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్, ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ నరేష్, పరశురామ్, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సదస్సులో కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్టిపిసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు పీఎఫ్ సమస్యలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పుట్టిన తేదీలో పొరపాట్లు, కాంట్రాక్టర్లు సరిగా పిఎఫ్ డబ్బులు కట్టకపోవడం, యజమాని మారినప్పుడు, ప్రస్తుతం నెంబర్ పై కాకుండా, పాత నంబర్ పై డబ్బులు జమ చేయడం, 58 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికులకు పెన్షన్ రాకపోవడం, గతంలో మ్యాన్నువల్ పద్ధతిలో ఉన్న పీఎఫ్ డబ్బులు ప్రస్తుత పిఎఫ్ నంబర్ లోకి జమ కాకపోవడం, గతంలో ఇచ్చిన సర్వీస్ సర్టిఫికెట్లలో పూర్తి ఇంటి పేరు లేకపోవడంతో ట్రాన్స్ఫర్ కాకపోవడం, తదితర సమస్యలు కార్మికులు ఎదుర్కొంటున్నారని, పీఎఫ్ సమస్యలపై కరీంనగర్ పిఎఫ్ ఆఫీస్ కు వచ్చే కార్మికులకు పీఎఫ్ సిబ్బంది సహకరించకుండా, ఇబ్బందులకు గురి చేసే విధానం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కార్మిక సంఘాల నాయకులు ఐఎన్టియుసి భూమల చందర్, సిఐటియు నాంసాని శంకర్, ఐఎఫ్టియు చిలుక శంకర్, నాయకులు గిట్ల లక్ష్మారెడ్డి, నాగభూషణం పాల్గొన్నారు.

## నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం...
## 41 డివిజన్లో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం...
## రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ రాజ్ ఠాకూర్....





రామగుండం:మే 27 ( జనం రిపోర్టర్ ) : .నిరంతర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ 41 డివిజన్లోని గాంధీ నగర్ లో ఎస్ డి ఎఫ్ స్పెషల్ ఫండ్ ఐదు లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ నిధులతో పాటు స్థానిక పరిశ్రమల సహకారంతో గోదావరిఖని పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు మీర్జా ఫజల్ బేగ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, ముస్తఫా, గట్ల రమేష్, కొలిపాక సుజాత, ఉమారాణి, శివ,విజయ్, కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల దశ తదితరులు ఉన్నారు.

# అమెరికా లోని డల్లాస్ నగరంలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరు కానున్న కోరుకంటి....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 27. జూన్.1న అమెరికా లోని డల్లాస్ నగరంలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు, బీ.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ సంబరాలకు



హైదరాబాద్ విమానాశ్రయం నుండి బయల్దేరిన మాజీ మంత్రులు కే.టి.ఆర్. , తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ , రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి.చందర్ , రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి.దామోదర్ , పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్.సింగ్.

## సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యం.... -ఎమ్మెల్సీ కవిత....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 27.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భా వించింది. ఇవాళ తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు.సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమ మే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా, సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతం లో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకు న్నామని, అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి, ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని, అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

## గోదావరిఖని

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం....





రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 27. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద రోగులకు, గర్భవతులైన మహిళలకు మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ పాల్గొని సహాయ సహకారాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ఆర్ ఎం ఓ డా. రాజు, సూపర్వైజర్ శివ, తాజ్, ఇతర హాస్పిటల్ సిబ్బంది, మక్కాన్ సింగ్ సేవా సమితి సభ్యులు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.సేవా కార్యక్రమాల ద్వారా మానవీయతను ప్రతిబింబించే విధంగా సమాజానికి తోడ్పడతామని ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ తెలిపారు.

## ఐఏఎస్ అధికారి అంటూ యువకులను నమ్మించి మోసం చేస్తున్న కిలాడి లేడీ అరెస్ట్

### డాక్టర్ ప్రత్యూష ఐఏఎస్‌గా చలామణీ అవుతూ యువకులను మోసం చేసి డబ్బులు వసూలు చేస్తున్న కిలాడి లేడీ సరితను అరెస్టు చేసిన పోలీసులు



నల్గొండ జిల్లా ( జనం రిపోర్టర్ ) : మిర్యాలగూడ మండలం లావుడి తండాకు చెందిన సరిత అలియాస్ ప్రత్యూష విద్యార్థిని ముసుగులో హాస్టల్లో ఉంటూ తోటి యువతుల సెల్ ఫోన్లు, నగదు దొంగలించేది కొంతకాలంగా డబ్బున్న వారిని టార్గెట్ చేస్తూ తాను డాక్టర్, ఐఏఎస్, డీఎస్పీ కూతురు అంటూ రకరకాల పదవులను వాడుకొని యువకులను మోసం చేస్తున్న సరిత ఏడాది క్రితం ఒక వైద్యుడిని బెదిరించి రూ.5 లక్షలు వసూలు చేసిన సరిత మరో యువకుడిని డబ్బు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించి మరీ డబ్బులు వసూలు చేసిన సరిత మూడు రోజుల క్రితం డైల్ 100 ద్వారా పోలీసులకు ఫోన్ చేసి తాను డీఎస్పీ సతీమణిని అంటూ ఒకసారి, యువతి హత్య జరిగిందని మరోసారి పోలీసులను ఆటపట్టించిన సరిత సరిత పైన చైతన్యపురి, ఉప్పల్, నల్గొండ టూ టౌన్, మిర్యాలగూడ వన్ టౌన్, నార్కెట్పల్లి, నల్గొండ పోలీస్ స్టేషన్లలో చోరీ కేసులు నమోదు చేసిన పోలీసులు నిన్న ఒక చోరీ కేసులో సరితను అరెస్టు చేయగా, వాస్తవాలు బయటపడడంతో రిమాండ్‌కు తరలించిన పోలీసులు

# జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధి సింథటిక్ ట్రాక్, గ్రౌండ్ ఎక్స్‌టెన్షన్ పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే, సింగరేణి జీఎం, సంబంధిత అధికారులు....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 27. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధి సింథటిక్ ట్రాక్, గ్రౌండ్




ఎక్స్‌టెన్షన్ పనులపై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, సింగరేణి జీఎం, సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు క్రీడా ప్రోత్సాహం అందించే దిశగా స్టేడియాన్ని ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి ప్రాక్టీస్ సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం నిబద్ధంగా పని చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల అభ్యున్నతి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.

## ఎల్బీనగర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

### మేయర్ గద్వాల విజయలక్ష్మి గారిఆధ్వర్యంలో ఎల్బీనగర్ జోన్ పరిధిలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది




సిటీ ఇంచార్జ్ అనీల్ కుమార్. 27: ( జనం రిపోర్టర్ ) : ఈ సందర్భంగా హస్తినాపురం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ పరిధిలో జరుగుతున్న ఎస్ ఎన్ డి పి నాలా పనులు నత్త నడకన జరుగుతున్నాయని ఏపీ ఎస్సీబీ కాలనీ నుండి బైరమల్ గూడా చెరువు వరకు జరుగుతున్న పనులు నత్త నడకన



సాగుతున్నాయని అదేవిధంగా వందనపురి కాలనీ నుండి కేకే గార్డెన్ వరకు పనులు ఇంకా మొదలు కాలేదని ద్వారకా నగర్ నుండి డి ఆర్ డి ఎల్ కాలనీ వరకు పనులు ప్రారంభం కాలేదని తెలపడం జరిగింది దీనికి స్పందించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు త్వరలోనే పనులను వేగవంతం చేస్తామని ఏవైతే పనులు మొదలు కాలేదు వాటిని తక్షణమే ప్రారంభిస్తామని తెలుపడం జరిగింది . ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ మరియు వివిధ విభాగాల అధికారులు వివిధ డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ బాధితుడికి బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్ ఆర్థిక సహాయం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : గత కొన్ని రోజులుగా చైతన్యపురి డివిజన్ కాలనీలో నివాసం ఉంటున్న డాక్టర్ శ్రీధర్ సోదరుడు గోపాల్ ముక్కు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని కాలనీ వెల్ ఫేర్ సభ్యులు రాష్ట్ర యువజన నాయకుడు శివ ప్రకాష్, కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్ లకు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం శివ ప్రకాష్, అతని మిత్రులు బాధితుడికి రూ.41 వేలు అందజేశారు. అనంతరం శివ ప్రకాష్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితుడి చికిత్స కొరకు మల్లారెడ్డి క్యాన్సర్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడతానని హామీ ఇచ్చాడు. బాధితుడు శివ ప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపాడు.

## యోగాసనాల వలన ఆరోగ్యం ..కమిషనర్ రమేష్ బాబు



పొన్నూరు మే 27. జనం రిపోర్టర్:అంతర్జాతీయ యోగా దినోత్సవము పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈనెల 21 నుండి వచ్చేనెల 20 వరకు యోగా మాసముగా పరిగణించి సంబరాలు నిర్వహిస్తుందని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు పేర్కొన్నారు.మంగళవారం పొన్నూరు లయన్స్ క్లబ్ నందు యోగ మాస్టర్ల చే కమిషనర్ యోగ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ శిక్షణ తరగతుల్లో పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమన్వయంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగాసనాల వలన మానసిక దృఢత్వం తో పాటు శారీరక పుష్టి చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు.

# కస్తూరి జింకల అవశేషాల ఆనవాళ్లు కనిపించడంతో కలకలం...

### అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న కస్తూరి జింక అవశేషాలు..



అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ) : అశ్వారావుపేట మండలం వినాయకపురంలో నివసిస్తున్న ఎస్.కె అబ్దుల్ హాఫీస్ ఇంట్లో అరుదైన జంతువుల అవశేషాలున్నాయని అటవీశాఖ అధికారులకు సమాచారం అందింది.ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్వో) మురళి నేతృత్వంలో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఒక బ్యాగులో చిన్న బంతుల్లా కనిపించే 13 అవశేషాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఇవి కస్తూరి జింకకు సంబంధించిన అవశేషాలేనా అన్న విషయంపై అధికారులు నిర్ధారణకు రావాల్సి ఉందని తెలిపారు. మార్కెట్లో వీటికి ఉన్న భారీ డిమాండ్ వల్ల వీటి విలువ చాలా ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ అవశేషాలకు సంబంధించి మరింత స్పష్టత కోసం హైదరాబాద్‌లోని సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ)కి పంపారు. వాటిని అబ్దుల్ హాఫీజ్ ఎక్కడ నుంచి సేకరించాడు, ఎందుకు సేకరించాడు, ఇందులో ఎవరి ప్రమేయమైనా ఉందా అన్న కోణంలో విచారిస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ ఆధ్వర్యంలో జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి, ఘన నివాళులు అర్పించిన రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్..



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 27.భారత తొలి ప్రధాని, ఆదర్శవాది నాయకుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతిని పురస్కరించుకొని రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “నెహ్రూ గారు దేశానికి చూపిన దిశ, శాంతి, ప్రజాస్వామ్యం, శాస్త్రీయ అభివృద్ధి, నేటికీ ప్రేరణగా నిలుస్తోంది. నేటి యువత ఆయన ఆదర్శాలను అనుసరించి దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి” అని నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన ఆలోచనలను నేటి తరం అందరికీ తెలియజేయాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు,ఎన్ ఎస్ యు ఐ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల లోని కేటీఆర్ క్యాంప్ కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడులు, దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తు...



అశ్వారావుపేట, ( జనం రిపోర్టర్ ) : మాజీ మంత్రివర్యులు మరియు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల తారక రామారావు క్యాంప్ కార్యాలయం పై కొంతమంది గుండాల దౌర్జన్యాన్ని అశ్వారావుపేట మండల %దీ=వా% పార్టీ యూత్ నాయకులు నారం రాజశేఖర్ తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ పోరాటం లగచర్ల నుంచి మొదలు పెడితే మొన్న జరిగిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో ఫైనాన్షియల్ ఫ్రాడ్ జరిగిందని సెంట్రల్ ఎంపవర్ కమిటీ స్పష్టంగా నివేదిక.యంగ్ ఇండియా నేషనల్ హెరాల్డ్ కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును చార్జిషీట్లో ఈడి చేర్చడం, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి ఎక్కిన ఈ నాయకులను అడుగడుగునా ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ ను చూసి తట్టుకోలేక, ఓర్వలేక ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని గత్యంతరం లేక, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కార్యాలయాలపై దాడి చేస్తున్నారు, ఈ దాడి లో అనేక మంది బిఆర్ఎస్ కార్యకర్తలు గాయపడినారు , ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులను మేధావి వర్గం ప్రజలు ఆలోచించాలి. మీ దొంగ హామీలు నెరవేర్చే వరకు, మా నాయకుడు కేటీఆర్ అడుగడుగునా మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటారని, దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేసారు.

# అభివృద్ధి చేయడమే నా లక్ష్యం...
## - ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మే 27. రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్యమైన అభివృద్ధి పనులను కళ్యాణ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజలతో కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్ నుండి 2ఇంక్ లైన్ ఎస్ టి పి వరకు అమృత్-2 పథకం కింద 2 కిలోమీటర్ల పొడవైన క్లోజ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు మొత్తం



వ్యయం రూ.20 కోట్లతో, ఈ కార్యక్రమం కళ్యాణ్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయబడింది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తరువాత వర్షపు నీటి నిల్వలు, డ్రెయినేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని భావిస్తున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "రామగుండం నగర అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నాం. ప్రజల సమస్యలపై సత్వర స్పందన, నిర్మాణాత్మక పరిష్కారమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు రామగుండం పట్టణ ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇ.ఇ రామన్, డి ఇ నాయక్, సంబంధిత మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## రోడ్లపై శబ్ద కాలుష్యం అరికట్టాలంటూ పోలీసులకు వినతి
## మైనర్ లు వాహనాలు నడుపకుండా చూడాలి
## కాంగ్రెస్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి






బొల్లారం మున్సిపల్(జనం రిపోర్టర్) :రోడ్లపై వాహనాల శబ్ద కాలుష్యం అరికట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్ల మహేందర్ రెడ్డి పోలీసులకు వినతి అందించారు. ట్రాఫిక్ పర్యవేక్షణ చేస్తున్న అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా మైనర్ పిల్లలు వాహనాలు నడుపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.బైక్ ల ద్వారా వస్తున్న పెద్ద పెద్ద శబ్దాలను గుర్తించి బైక్ లను సీజ్ చేయాలని ఆయన ఆ విజ్ఞప్తి లో కోరారు.మహిళలు జనాలున్న చోటే పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ఉన్నారని,బొల్లారం లో బైక్ ల కారణంగా శబ్ద కాలుష్యం రోజురోజుకూ పెరుగుతుందని అందులో పేర్కొన్నారు. బైకులను నడిపే యువకులు , ఒకే బైక్ పై ముగ్గురు, నలుగురు వెళ్తూ పటాకులు పేల్చినట్టుగా పెద్ద శబ్దాలు చేస్తూ ఉన్నారని ఇలాంటి వ్యక్తులకు పోలీస్ కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని. అసలు బైక్ నుండి ఎక్కువ శబ్దాలు, పటాకులు శబ్దాలు ఎలా వస్తున్నాయో గుర్తించాలని,సైలెన్సర్ లో పేలినట్టుగా బైకులు నడుపుతూ రాత్రిపూట వెళుతున్నారు కాబట్టి ఈ శబ్ద కాలుష్యం చేస్తున్న యువకులను, మైనర్ పిల్లలు నడుపుతున్న వాహనాలు గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వారి తల్లిదండ్రులని పిలిపించి మాట్లాడాలని కౌన్సిలింగ్ ఇచ్చి, బైకులు సీజ్ చేయాలని ఆయన పోలీసులను కోరారు.

## చిట్టి గిద్ద గ్రామంలో విద్యార్థి ఆత్మహత్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ మే 27( జనం రిపోర్టర్) నవాబుపేట మండల పరిధిలోని చిట్టి గిద్ద గ్రామంలో డిగ్రీవిద్యార్థిబక్కని సందీప్ తండ్రి యేసయ్య వయసు 23 సం"సోమవారం సాయంత్రం సొంతం పొలం వద్ద వేప చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతి చెందిన సందీప్ తల్లిదండ్రి బంధువుల దగ్గరికి వేరే ఊరికి వెళ్లారు. సందీప్ మృతి చెందిన సంఘటన పక్కవారు పొలాల నుండి వస్తున్న వ్యక్తుల కంటపడగా చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందినా వెంటనే తల్లిదండ్రి పొలం దగ్గరికి వచ్చేసరికి కుమారుడు సందీప్ మృతి చెంది ఉన్నాడు మా కుమారుడు ఎందుకు ఉరేసుకున్నాడు ఏమైందో ఎందుకని తల్లిదండ్రులు బోరున నేర్చుకుంటూ గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు వెంటనే గ్రామస్తులు నవాబుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై అరుణ్ కుమార్ వెళ్లి జరిగిన సంఘటన వివరాలు తెలుసుకొని పంచనామ చేసి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమాటర్ కు తరలించారు. ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థిని పంచనామ చేసి జరిగిన సంఘటనను పూర్తిగా విచారణ చేస్తామనిఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.




## ఆర్టీసీ ఉద్యోగులకు
## ప్రగతి చక్రం అవార్డులు అందజేసిన డిపో మేనేజర్



వరంగల్: (జనం రిపోర్టర్) : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి గారి ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల ప్రగతి చక్రంఅవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నర్సంపేట డిపో లో పనిచేస్తున్న ఉద్యోగులు కండక్టర్లు సంతోష్,స్రవంతి, రమేష్, సుమీల మరియు డ్రైవర్ అశోక్ రెడ్డి, మెకానిక్ రవి, రమేష్ లకు డ్యూటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు ప్రగతి చక్రం అవార్డు ప్రశంసా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ , యం ఎఫ్ ప్రభాకర్ , సూపర్వైజర్లు మరియుడిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# : ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...





స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రమాదాలు.
హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని అధికారులు.
ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ అండ్ బి.

పొన్నూరు మే 27 .జనం రిపోర్టర్:గుంటూరు-బాపట్ల( జి బి సి రోడ్డు)ప్రధాన రహదారిపై దశాబ్దాలుగా ఎంతోమంది ప్రజలు రోడ్డుప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రాణాలు పోవటం ఒక వంతు అయితే వారి కుటుంబాలు శోకసముద్రంలో మునిగిపోతూ చిన్నాభిన్నమవుతున్న ఘటనలు చాలా ఉన్నాయి. కాలక్రమేణ ప్రభుత్వాలు ఈ ప్రధాన రహదారి కొంతమేరకు అభివృద్ధి విస్తరణ చేశారు. అయినా కానీ సంబంధిత రోడ్డు భవనాల శాఖ అధికారులు ప్రమాద మలుపుల వద్ద బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పాటు స్పీడ్ బ్రేకర్ల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని కారణంగా వ%శీ%దలాదిమంది వాహన చోదకులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. కొందరు వికలాంగులుగా మిగులుతున్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు మండలం పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామం జి బి సి రోడ్డు వద్ద ఇటీవల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారే కానీ ప్రమాద సూచిక బోర్డులు, జీబ్రా లైన్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయటం మర్చిపోయారు. దీంతో ఈ ప్రాంతంలో రాత్రివేళ వాహనచోదకులు ప్రమాదాల బారిన పడి క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారు. ప్రధాన రహదారి సాధారణంగా ఉందని వాహనచోదకులు ప్రయాణిస్తుంటే స్పీడ్ బ్రేకర్ కనపడక కిందపడి తీవ్ర గాయాల పాలవుతున్న ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య వైఖరికి ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోవడంతో పాటు దీర్ఘకాల వికలాంగులుగా మిగిలిపోతున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి రహదారులు నిర్మిస్తున్న ప్రభుత్వం ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యానికి వందలాదిమంది వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దశాబ్దాలు తర్వాత పొన్నూరు మండలం పచ్చలతాడిపరు గ్రామం తో పాటు చేబ్రోలు మండలం నారాకోడూరు సమీపాన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాద సూచిక బోర్డులు వేయకపోవడం పై ప్రజలతోపాటు వాహన చోదకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తు ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేసి నారాకోడూరు సమీపమున రహదారిపై స్పీడ్ బ్రేకర్లు నిర్మించారు. ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయటం మర్చిపోయారు. అధికారుల నిర్లక్ష్యానికి ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లోరోజుకు ఒక ప్రమాదం జరుగుతుంది. ఇటీవల స్పీడ్ బ్రేకర్లు ప్రమాద సూచిక బోర్డు లేకపోవడంతో గ్యాస్ ట్యాంకర్ లారీ అదుపుతప్పి పడిపోయింది. అదృష్టవశాత్తు గ్యాస్ లీకు అవ్వకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తు గ్యాస్ ట్యాంకర్ పేలితే పదుల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసేయి.. ఈ ఘటనకు ఎవరూ కారణం అని పలువురు ప్రశ్నలు సంధించారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్య ధోరణికి ప్రధాన రహదారిలో వందలాది మంది ప్రాణాలు పోయాయి. మరికొన్ని ప్రాణాలు పోకముందే ఆర్ అండ్ బి అధికారులు మత్తు నిద్ర వీడి స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి వాహన చోదకుల కుటుంబాలకు సహాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## భావితరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి:
## శంకర్‌పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి (జనం రిపోర్టర్) :భావితరాల కోసం ప్రతి ఒక్కరూమొక్కలు నాటాలని శంకర్పల్లి మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా హరితసేన మండల ఇన్చార్జిగా మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామానికి చెందిన గొల్ల మల్లేశంను నియమించారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీతో కలిసి మల్లేశం మొక్కలు నాటారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రత పర్యావరణం దెబ్బ తినడంతో వింత వ్యాధులు అంటువ్యాధులు ప్రబలుతాయని వీటిని అరికట్టాలంటే సమిష్టిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలన్నారు. మొక్కలు నాటడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అంతే కాకుండా విరివిగా వర్షాలు పడి పంటలు కూడా పుష్కలంగా పండుతాయి అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. హరితసేన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ కు మల్లేశం ధన్యవాదాలు తెలియజేశారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ హరితసేన మండల ఇన్చార్జిగా నియమించినందుకు కో ఫౌండర్ రాఘవేందర్, సెక్రెటరీ అమృతలాల్, మాజీ ఎంపీపీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, జాంగిర్ ఖాన్, మహేందర్ రెడ్డి, సంజయ్, ఇంద్రసేనారెడ్డి, వెంకటరామిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

## ఘనంగా సాయి లోకేష్ జన్మదిన వేడుకలు




నందలూరు,(జనం రిపోర్టర్) :మండలంలో భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ జన్మదిన సందర్భంగా రాజంపేట భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ డా. అరిగె రాంప్రసాద్ ఆధ్వర్యంలో మండల బీజేపీ నాయకులూ, కార్యకర్తలు కుంపిణిపురంలోని వరాహ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ వైద్యశాలలో పేషంట్లకు బ్రెడ్డు, ఆపిల్ పండ్లు వితరణ చేయడం జరిగింది.అలాగే బస్టాండ్ కూడలి వద్ద పేదలకు సాయి లోకేష్ చేతుల



మీదుగా ఉచిత అల్పాహార వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు చుక్కా శ్రీనివాసులు, శివారెడ్డి, విఠల్ స్వామి, హెచ్. డి ప్రసాద్, మండెం నాగేంద్ర, మురళి, జయకుమార్ రెడ్డి, సుబ్బయ్య, మహేష్, రమణ గౌడ్, హర్ష, అనిల్ కుమార్, హరి తదితరులు సాయి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నవాబుపేట్ మండల కేంద్రంలో మాత రమాబాయి
## 90వ వర్ధంతి ఘనంగానివాళులు అర్పించిన అంబేద్కర్
## యువజన సంఘం అధ్యక్షుడు దివిటి ఆనందం ఆధ్వర్యంలో..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్(జనం రిపోర్టర్) : నవాబుపేట్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారంమాత రమాబాయి 90వ వర్ధంతి సందర్భంగా నవాబుపేట మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించిన అంబేద్కర్ మండల అధ్యక్షులు దివిటీ ఆనందం, ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాదళిత రత్న అవార్డు గ్రహీత బి శివరాజ్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురంశాంతికుమార్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు కృష్ణ,బీఆర్ఎస్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్, పత్రిక మిత్రులు రాకేష్, లక్ష్మయ్య, పాండు, రవి, లక్ష్మణ్,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట, ఖానాపూర్ మండలాల
## మహిళా సమాఖ్య మహాజన సమావేశాలు
### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

వరంగల్ :మే27(జనం రిపోర్టర్): రూ.18 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను నర్సంపేట మండలం సమాఖ్య సభ్యులకు అందించిన ఎమ్మెల్యే . ఖానాపూర్ మండల సమాఖ్య సభ్యులకు రూ.10 కోట్ల 20 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ....నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట మండల మహిళా సమాఖ్య సమావేశం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదే విధంగా మహిళలకు రూ.18 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు.అనంతరం ఖానాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన మండల మహిళా సమాఖ్య మహాజన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధ్యమతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంతో పావలా వడ్డీతో రుణాలు అందించడం ప్రారంభించి మహిళల ఆర్థికాభివృద్ధికి నాంది పలికిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.

## -నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పననే
### -ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లక్ష్యం..!!
### ఈనెల 29న జరిగే మెగా జాబ్ మేళానుసద్వినియోగం చేసుకోవాలి..!!
### కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాణిక్ రావు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ మే 27 (జనం రిపోర్టర్) తాండూర్నియోజకవర్గం లో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పననే తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి లక్ష్యం అనిబషీరాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాణిక్ రావు అన్నారు.తాండూర్ నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సువర్ణ అవకాశం గా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో ఈనెల 29న ఉదయం 9 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే మెగా జాబ్ మేళాను తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగంచేసుకోవాలని బషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మండల్ కురువ సంఘం ఉపాధ్యక్షుడు మాణిక్ రావు అన్నారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను తెలంగాణ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ మార్కెటింగ్ మిషన్ (ఈ జీ ఎం ఎం) సహకారంతో 50 కంపెనీలతో దాదాపుగా పది వేల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో విద్యా అర్హతగా పది,ఇంటర్,డిగ్రీ , పీజీ, బిటెక్ చదువుకున్న నిరుద్యోగులకు మార్కెటింగ్, ఐటీ, బ్యాంకింగ్, నర్సింగ్ తదితర రంగాలలో ఉద్యోగం కల్పిస్తారని తెలియజేశారు. ఈ అవకాశంతో నిరుద్యోగులు ఆయా రంగాలలో ఉద్యోగం పొంది ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. ఈ మంచి అవకాశాన్ని తాండూర్ నియోజకవర్గం లో నాలుగు మండలాల్లో యువత ముందుకు వచ్చి వారికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవద్దని సూచించారు. ఇట్టి జాబ్ మేళా నిర్వహించిన తాండూర్ ఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మానికిరావు అన్నారు.

## ఏలేశ్వరం నగర పంచాయతీలో యోగాంధ్ర కార్యక్రమం




ఏలేశ్వరం, మే 27, జనం రిపోర్టర్,శ్వాసపై ధ్యాసతో తనువు మనసును ఏకం చేసి సుసంపన్న ఆరోగ్యాన్ని బాటలు వేసే యోగా ఔన్నత్యాన్ని ప్రతి కుటుంబానికి, ప్రతి వ్యక్తికీ చేరువచేసే ఉద్దేశంతో ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఇందులో భాగంగా మంగళవారం ఏలేశ్వరం నగర పంచాయతీలో చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య నగర పంచాయతీ కమిషనర్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం యోగా గురువు రాజశేఖర్ మాస్టారు ఓంకారంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యోగా క్రమం తప్పకుండా చేయడం వలన సాధన చేయడం వలన హృదయ సంబంధ వ్యాధులు, రక్త పోటు వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి అన్నారు. ఉద్యోగులు యోగాలు సాధన చేస్తూ ఒత్తిడిని నియంత్రించుకోవచ్చని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం జూన్ 20 తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తురోతు మురళి, అచ్చిరాజు, పారేపల్లి వెంకటరమణ, ఎంఈఓ వరలక్ష్మి మరియు నగర పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కడప మహానాడులో పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల





పొన్నూరు మే 27 .జనం రిపోర్టర్:తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమంలో మంగళవారం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ప్రతినిధుల పేర్లు నమోదు చేసుకొని మీడియా అంశాలను పర్యవేక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగు ప్రజల అభివృద్ధి కోసం మహానాడులో వివిధ ప్రతిపాదనలు చేస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు ప్రజల అసలైన పండగ మహానాడు అన్నారు.

## బంట్వారం మండల
## నూతన ఎస్ ఐ ని కలిసిన ఎం ఆర్ పీ ఎస్ నాయకులు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: బంటారం మే 27,( జనం రిపోర్టర్)వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన, ఎస్ ఐ విమలను కలిసిన ఎం ఆర్ పీ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పీ,ఎస్ ఇంచార్జి భరత్ కుమార్, ఎం ఆర్ పీ ఎస్ మండల అధ్యక్షులు పెద్ద శ్రీశైలం, మరియు శ్రీనివాస్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావం
## కళాకారుల సంక్షేమమే ఫోక్ ఇండస్ట్రీ లక్ష్యం

ప్రభుత్వం500 గజాల స్థలం ఇచ్చి కళాకారులను ఆదుకోవాలి

తెలంగాణ సాధనలో కళాకారులది ప్రధాన పాత్ర



(జనం రిపోర్టర్):గత 30 సంవత్సరాల నుండి కళనే నమ్ముకుని జీవనం సాగిస్తూ, తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాల పాటు ఎనలేని కృషిచేసి తెలంగాణ రావడంలో ప్రధాన భూమిక వహించింది కళాకారులని పలువురు నేతలు అన్నారు, కొమురవెల్లి లోని హెూటల్ వన్ లొ జరిగిన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ సమావేశంలో వివిధ రంగాల కళాకారులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా కలకు జీవం పోస్తూ ఎవరికి వారికి జీవిస్తున్న మనం ఇప్పుడు ఒకటై ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కళాకారులకు ఎటువంటి చేయూతలేదని ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మా కళాకారులను




ఆదుకోవాలని వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు, తీర్మానాలు ప్రభుత్వం ఒక్కొక్క కళాకారునికి 500 గజాల భూమిని కల్పించాలి, కళాకారులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను మంజూరు చేయాలి, వృద్ధ కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలి, కళాకారులకు గుర్తింపు కార్డులు ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించాలి, కళాకారులకు ఆరోగ్య భీమా ఇస్తూ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలి, ఈ సందర్భంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ కమిటీని ప్రకటించడం జరిగింది అధ్యక్షుడిగా పత్తిపాటి రమణాకర్,ప్రధాన కార్యదర్శిగా సత్తార్ బాయ్,కోశాధికారిగా గజ్వేల్ వేణు, ఉపాధ్యక్షులుగా జిఎల్ నాందేవ్, ఫోక్ ఇండస్ట్రీ సలహాదారులుగా దరువు అంజన్న, మిట్టపల్లి సురేందర్, అంతడుపుల నాగరాజ్, అభినయ శ్రీనివాస్, కోదారి శీను, అంబటి వెంకన్న, బైరాగి మోహన్, కళాంజలి రాజేష్, దత్తాత్రేయ, చికోడు నరసింహులు, కాదూరి గణేష్,వస్పరి విష్ణు, కాపర్తి మల్లికార్జున్ ఉన్నారు, కోర్ కమిటీ సభ్యులుగా జడల రమేష్,మాట్ల తిరుపతి, శంకర్ బాబు, వడ్లకొండ అనిల్, బుర్ర సతీష్, పొద్దుపొడుపు శంకర్, మాంకాల ప్రసాద్, మల్లిక్ తేజ,పాత శ్రీధర్, గణ శ్యామ్, బుర్ర నటరాజ్, ఓరుగంటి శేఖర్, కోడం సంతోష్, తేలు విజయ, వినోద్, విజువల్ శ్రీనివాస్ తదితరులను ఎన్నుకున్నారు

## 2014 లో ఈ చారిత్రాత్మక రోజున, నరేంద్ర మోడీ భారతదేశ 14 వ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు ????



సిటీ ఇంచార్జ్ అనిల్ కుమార్, మే 27:-(జనం రిపోర్టర్):2014 మే 26. సాయంత్రం 6 గంటల 13 నిమిషాలకు భారత దేశ ప్రధాన మంత్రిగా తొలిసారి నరేంద్ర మోదీ ప్రమాణాస్వీకారం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన పాలన నిరాంటంకంగా కొనసాగుతోంది. 2014, 2019, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో.. అఖండ విజయాలను నమోదు చేసి.. వరుసగా మూడు సార్లు ప్రధాని పదవిని స్వీకరించారు. అప్రతిహతంగా దూసుకెళ్తున్న మోదీ పాలన నేటితో 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. భారత దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత అత్యధిక కాలం ఈ దేశానికి సేవలందించిన ప్రధానిగా నరేంద్ర మోదీ పేరు చిరస్థాయిగా నిలిచిపోనుంది.2014 నుండి ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ఆర్థికంగా బలపడింది, ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ పరివర్తన, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాలను చేపట్టారు. ఆయుష్మాన్ భారత్, జన్ ధన్ యోజన వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేశాయి. మోదీ పాలనలో దేశం అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది.2014 నుంచి ఇప్పటి వరకు ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకుంది. మోదీ క్రియాశీలక నాయకత్వంలో దేశం కొత్త పుంతలు తొక్కింది. తాజాగా... జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. యునైటెడ్ స్టేట్స్, చైనా, జర్మనీ తర్వాత అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే అని గర్వంలో ప్రతి భారతీయుడు చెప్పుకోవచ్చు.బలమైన జాతీయ భద్రతా చర్యల గురించి మాట్లాడుకుంటే... 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్, 2019లో జరిగిన బాలకోట్ వైమానిక దాడి ఆయన నాయకత్వంలో భారత్ బలమేంటో ప్రపంచానికి తెలిసొచ్చింది. ఇటీవలె పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ ఎంత దృఢంగా స్పందించిందో చూశాం. మన దేశ పౌరులపై పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ కూల్చాం. ఆపరేషన్ సిందూర్‌తో ఈ ప్రపంచానికి భారత సైనిక శక్తి గురించి చాటిచెప్పాం.జై భారత్..??జై జై మోడీ జీ..??మడేలేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి సహకరించాలి... శిథిలావస్థలో 80ఏండ్ల క్రితం నిర్మించిన ఆలయం.. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన రజకులు..

## మడేలేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి సహకరించాలి...

శిథిలావస్థలో 80ఏండ్ల క్రితం నిర్మించిన ఆలయం..

ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన రజకులు..




చిగురుమామిడి( జనం రిపోర్టర్ ):మడేలేశ్వర స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని రజక కులస్తులు కోరుతున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామ శివారులోని కట్టపై గల మడేలేశ్వర స్వామి ఆలయం వద్ద వరుకోలు రవీందర్ ఆధ్వర్యంలో రజకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజక కులస్తులు మాట్లాడుతూ తాక్కల్లా కుంట కట్టపై గత 80ఏళ్ల క్రితం తమ పూర్వీకులు నిర్మించిన మడేలేశ్వర స్వామి ఆలయం పూర్తి శిథిలావస్థకు చేరిందని,దీంతో తాము పునర్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు రజకులు తెలిపారు.గ్రామంలోని అన్ని కులాల వారు,అన్ని పార్టీల నాయకులు సహకరించినట్లయితే మడేలేశ్వర స్వామి ఆలయం నిర్మాణం జరుగుతుందని వారు ఆకాంక్షించారు.వీలైనంత త్వరలో ప్రభుత్వం సహకారంతో,గ్రామస్తుల అందరి సహకారంతో మడేలేశ్వర స్వామి ఆలయాన్ని పునర్ నిర్మిస్తామని రజక కులస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక కులస్తులు వరుకొలు సారయ్య,వరుకొలు కనకయ్య, వరుకొలు వెంకటయ్య, వరుకొలు సమ్మయ్య, వరుకొలు కనకయ్య,వరుకొలు పర్శయ్య, వరుకొలు రవి,వరుకొలు రవీందర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్యాక్రాంతం అవుతున్న దళితుల భూమిని కాపాడండి



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్):హసన్ పర్తి మండలంలోని నాగారం గ్రామ శివారులో దళిత పేదలకు దానంగా ఇచ్చిన భూమిని కొందరు వ్యక్తులు నఖిలీ పత్రాలు సృష్టించి అన్యాయంగా ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని, వెంటనే దానిని కాపాడాలని గ్రామస్తులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.పూర్వం నాగారం గ్రామానికి చెందిన దేశాయిలుగా పేరు పొందిన వారికి చెందిన భూమి సర్వే నెంబర్ 421,422,423,424లలో కొన్ని వందల ఎకరాలలో ఉండగా, అందులో నుండి వారు అమ్ముకోగా మిగిలిన 5-25 ఎకరాల భూమిని వారు గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 0-10గుంటల చొప్పున దున్నుకొని బతుకుమని దానంగా ఇచ్చారని గ్రామస్తులు కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.దళితులకు ఇచ్చిన భూమిని ఆక్రమించి, సదరు వ్యక్తులు ఆ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు.తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకొని, తమకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని వారు కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా కుక్కముడి రాజారాం, కుక్కముడి మొగిలి, కుక్కముడి చంద్రమౌళి, కుక్కముడి రాజయ్య, బండారి ఎల్లయ్య, బండారి సరోజన,బండారి అశోక్, బండారి రవి, తోట రాజయ్య,తోట ఖిలయ్య, తోట రాము, తోట ప్రవీణ్ కుమార్, బండారి సూరయ్య,బండారి జాని, బండారి దేవయ్య, చిలువేరు వాణశ్రీ, ఎలుకటి సుక్కయ్య కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్): వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ లింగ నాయక్, సుధీర్‌డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి, మంగళవారంవ్యవసాయం మరియు ఋతుపవన సంసిద్ధత పై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవారికి అందేలా చూడాలన్నారు. రుతుపవనాలు ముందుగానే రావడం వల్ల అకాల వర్షాలు కురియడం వల్ల మరి ధాన్యం తడిసే ప్రమాదం ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రైతులకు కూడా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ లకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. భూభారతి చట్టమే కాదు ప్రజల చుట్టమని ముఖ్య మంత్రి తెలిపారు. భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వాటికి సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న మోడల్ ఇళ్లను ప్రజలు సందర్శించేలా చూడాలని ఆయన తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్య మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ లు, జిల్లా స్థాయి అధికారులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యల ప్రదకారంలో పరిష్కారంలో తమ పనితనాన్ని నిరూపించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.వర్షాలు కురిసే సమయంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.జిల్లా కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, ఇంచార్జ్ డిసిఎస్ఓ తూక్యా నాయక్, డిఎంసిఎస్ రాము, డిసిఓ నాగార్జున, డిఎంఓ సారంగపాణి హౌసింగ్ పిడి కృష్ణయ్య, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పరస్పర సహకారంతో మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించాలి...

ప్రజావాణిలో ఫిర్యాదుపై ఇందుర్తిలో ఎఫ్డిఓ విచారణ...




చిగురుమామిడి( జనం రిపోర్టర్):మత్స్యకారులు పరస్పర సహకారంతో ఆర్థికాఅభివృద్ధి సాధించాలని, ఐకమత్యంతో సంఘాన్ని ఆదర్శంగా నిలుపుకోవాలని జిల్లా మత్స్య అభివృద్ధి శాఖ అధికారి (ఎఫ్ డి ఓ) మంజుల పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని మత్స్య పరిశ్రమక సహకార సంఘం భవనంలో మాజీ అధ్యక్షులు గౌరవేని కనకయ్య,లింగమూర్తి, తిరుపతి,కూన కృష్ణం రాజులు ఈనెల 19న ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం మత్స్యకారుల అందరి సమక్షంలో ఎఫ్డిఓ మంజుల విచారణ చేపట్టారు.అనంతరం ఎఫ్ డి ఓ మంజుల మాట్లాడుతూ సంఘంలో తప్పకుండా సర్వసభ్య సమావేశాలు నిర్వహించాలని,సంఘంలో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికి చేపలు విక్రయించగా వచ్చిన వాటాదనాన్ని పంపిణీ చేయాలని అధ్యక్షులకు ఆదేశించినట్లు చెప్పారు.వాటా దనం పంపిణీ చేశాకే మెజార్టీ సభ్యుల ఆమోదమేరకే చేపలను పట్టే కార్యక్రమానికి తీర్మానం చేయాలన్నారు.సంఘం డబ్బులతో కొనుగోలు చేసిన 2గుంటల భూమి విషయమై మరొకసారి మాజీఅధ్యక్షులు,పాలకవర్గ సభ్యుల సమక్షంలో సమావేశమై చర్చించుకొని సమస్యను పరిష్కరించుకోవాలని వారికి చెప్పినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకృష్ణ,సంఘం అధ్యక్షులు గట్టు శ్రీనివాస్,కార్యదర్శి కూన ముత్తయ్య,ఉపాధ్యక్షులు బొల్లి రాజయ్య, మాజీ అధ్యక్షులు కునచ్చుల మహేందర్,సంఘం డైరెక్టర్లు,మత్స్యకారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ అంగడి స్థలంలో వెలసిన ఇల్లు
## అనుమతి అవసరం లేదు నాకు
### ఒక గుంటకు పట్టా పుస్తకము ఉంది నన్ను ఎవరు ఏం చేయలేరు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్): కబ్జాదారు అతి ఉత్సహం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 65 వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలనుండి గ్రామానికి సంబందించిన అంగడి భూమి లో వలుస కార్మికుడిగా వచ్చిన వొడారి రాజయ్య అను వ్యక్తి వచ్చి అందులో ఒక గుడిసె వేసుకున్నాడు ప్రభుత్వ భూమి కనుక గ్రామ ప్రజలు పేద వాడు కదా అని ఊరుకున్నారు ఇదే అదనుగా భావించి కొందరు కబ్జాదారులు ధరణి లోని తప్పులను అదునుగా చేసుకొని అతనికి ఒక గుంట రిజిస్ట్రేషన్ చేపించారు దానితో మొదలుకొని ఉన్న అంగడి స్థలాని మొత్తం కబ్జా చేసి దళారులకు రిజిస్ట్రేషన్ చేపించి ప్రభుత్వ భూమిని అన్యకాంతం చేస్తున్నారు ఇది ఇలా ఉండగా గుంట రిజిస్ట్రేషన్ చేసుకున్న రాజయ్య మాత్రం మెల్ల మెల్లగా అందులో ఏలాంటి అనుమతులు లేకుండా ఇల్లు నిర్మించుకున్నాడు ఇదేమిటి అని గ్రామ ప్రజలు ప్రశ్నించగా నాకు గుంట భూమి రిజిస్ట్రేషన్ ఉంది మీరు ఎక్కడ చెప్పుకుంటారో చెప్పుకోండి నాకు అన్ని అనుమతులు ఉన్నాయ్ అని మాట దాటవేసే ప్రయత్నం చేస్తున్నాడు దీని పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు మాత్రం తీసుకోవడం లేదు ఇందులో మర్మం ఏమిటో అంతు పట్టడం లేదు ఒక గుంటే కదా అని వదిలేస్తే మొత్తం నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలం కబ్జా కోరుల వశం అవుతుంది అని గ్రామస్థులు వాపోతున్నారు అక్రమ కట్టడాలు అపి ప్రభుత్వ భూములు కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు ఇక నైనా అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని గ్రామస్తులు తెలియజేస్తున్నారు మరి ఇక అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి

## ఈ నెల 31 న
## ఛలో వరంగల్ మందకృష్ణ మాదిగకు స్వాగతం పలికేందుకు



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరండిస్థలం కాళోజీ కళాక్షేత్రంరుద్రపోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుహనుమకొండ జిల్లా ఇన్చార్జి. పిలుపు భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు ఈ రోజు భీమదేవరపల్లి మండల%శీ% లోని ముల్కనూర్ విశ్వశాంతి స్కూల్లో ఎమ్మార్పీఎస్ స్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకట్ స్వామి మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా రుద్రపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడారు.అదే రోజు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు.భీమదేవరపల్లి మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగద్దల సుకుమార్ మాదిగ ఎంఎస్ పి జిల్లా అధ్యక్షులుబండారి సురేందర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రేను కుంట్ల బిక్షపతి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధుకర్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చందర్, మాడుగుల స్వామి, ఐలపాక స్వామి, మహేందర్,కనకం రాజేష్, దిలీప్,రమేష్,సతీష్ రాజు తదితరులు పాల్గొన్నారుసామాజిక ఉద్యమ నమస్సులతో ...హుస్నాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ

## : యోగ కార్యక్రమానికి తీరంలో స్థల పరిశీలన.



మొగల్తూరు, మే27 జనం రిపోర్టర్: వచ్చే నెల 9వ తేదిన పేరుపాలెం సాగర తీరంలో యోగా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకు సం బందించి జిల్లా వ్యాప్తంగా జరిగే యోగా కార్యక్రమంకు పేరుపాలెం తీరంలో అనువైన స్థలాలను నరసాపురం ఆర్డీవో దాసి రాజు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ కె.రాజ్ కిషోర్, ఎంపీడీవో త్రిశూల పాణి, ఆర్ఎ నిరంజన్, మేళం బన్ను తదితరులు పాల్గొన్నారు.

## మలవ్యర్థాల ట్యాంకర్లను అడ్డుకున్న గ్రామస్థులు.




మొగల్తూరు, మే27 జనం రిపోర్టర్: పేరుపాలెం సాగర తీరానికి వస్తున్న మలవ్యర్థాల ట్యాంకర్ లారీలను గ్రామస్థులు మంగళవారం సాయం త్రం అడ్డుకున్నారు. తీరం వెంబడి తోటల్లోనూ, సముద్రం వెంబడి సుదూర ప్రాంతాల నుండి మలవ్యర్థాలను ట్యాం కర్లతో తీసుకువచ్చి ఇక్కడ వదులుతున్నారని గ్రామస్థులు సత్తినేని శంకర్, చల్లా దొరబాబులు తెలిపారు. ఇక్కడ ట్యాంకర్లతో మలవ్యర్థాలు నిరంతరం రాత్రి సమయంలో వదులతుండటంతో రైతులు, పర్యాటకులు దుర్వాసన భరిం చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తీరం నందు పర్యావరణ కాలుష్యంకు విఘాతం కలిగించే ఈట్యాంకర్లు తీరానికి రాకుండా పర్యవేక్షణ చేయాలని వారు కోరారు.

# అలా చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా..

## జగన్‌కు మంత్రి లోకేశ్ సవాల్



**అమరావతి,:** వైసీపీ అధినేత జగన్‌కు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ విసిరారు. ఉరసా కంపెనీకి ఎకరం 99 పైసలకు కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా అని స్పష్టం చేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం పరిశ్రమలను తరిమేసింది. ఉరసా సంస్థకు 99పైసలకు ఎకరా భూమి ఇచ్చినట్లు జగన్ నిరూపిస్తే, రాజీనామా కు నేను సిద్ధం. టీసీఎస్‌కు 99 పైసలకు ఇచ్చాం, ఉరసాకు మార్కెట్ ధరకే భూములిచ్చాం. విశాఖలో 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తే ఇక విశాఖ నగరాన్ని అందుకోలేము. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో చేస్తోంది. మద్యం కుంభకోణం లో జగన్ వైఖరి దొంగే దొంగా దొంగా అన్నట్లు ఉంది. రాష్ట్రానికి ఇక పరిశ్రమలు వస్తాయే కానీ ఒక్కటీ బయటకు పోదు. రాష్ట్రం నుంచి పరిశ్రమలు పారిపోవటానికి ఏపీలో ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం లేదు..అని మంత్రి లోకేశ్ విమర్శించారు. పార్టీలో పదవులపై మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. పార్టీ నాకు ఏ బాధ్యత అప్పగించిన చేస్తా. పార్టీ కోసం కష్టపడిన అందరికి పదవులు వస్తాయి. నేను విద్యాశాఖ మంత్రి అయ్యాక ఏపీలో ఏ ఒక్క పాఠశాల మూసివేయలేదు. పదవులు రాలేదు అని నేతలు అలగడం మానేయాలి. సరైన సమయంలో పదవులు వస్తాయి. నేతలు అలగడం మాని పార్టీ కోసం కష్టపడి పని చేయాలి. వైసీపీ నేతలు ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని కళ్ళు తెరిచి చూడాలి..అని లోకేశ్ పేర్కొన్నారు. ఇక తదుపరి సీఎంగా మీరేగా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ స్పందిస్తూ..ముఖ్యమంత్రి పదవికి అంత తొందరేముంది? చంద్రబాబు యంగ్ అండ్ డైనమిక్ నాయకులు. ఆయన ఇంకా యువ నాయకుడే. దేశానికి మోదీ, రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఇంకా చాలా అవసరం. ప్రజలకు సేవ చేసేందుకు పదవితో సంబంధం లేదు. అధికారంలోకి వచ్చాం కాబట్టి అంతా బాగుందనే భావన సరికాదు. క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు వెళ్తేనే వాస్తవాలు తెలుస్తున్నాయి. వీరయ్య చౌదరికి నివాళులర్పించేందుకు వెళ్తే పొగాకు రైతులు సమస్యలు తెలిశాయి. వెంటనే అధికార యంత్రాంగాన్ని, మంత్రుల బృందాన్ని అప్రమత్తం చేశాం. పార్టీకి ఎప్పుడూ నిరంతరం ఫీడ్ బ్యాక్ అవసరం అనటానికి ఇదో ఉదాహరణ. మండల స్థాయి నుంచి పొలిట్ బ్యూరో వరకూ వర్కింగ్ గ్రూప్ ఫార్ములా అమలు చేయాలనుకుంటున్నాం. క్షేత్ర స్థాయి వాస్తవాలు కోసం ఇది ఎంతో అవసరం. కింది స్థాయి అభిప్రాయాలపై నిరంతర చర్చ జరగాలి. దేశంలో ఎక్కడా లేని విధంగా 9వేల పై చిలుకు పాఠశాలల్లో ప్రతీ తరగతికి ఒక టీచర్ విధానం తీసుకొస్తున్నాం. ప్రధాని సమావేశంలో ఎన్నో సలహాలు, సూచనలు పరస్పరం పంచుకున్నాం. నా లాంటి యువకుడితో దాదాపు 20ప్రశ్నలకు మోదీ సమాధానం ఇవ్వటం ఆయన గొప్పతనం. పార్టీ బలంగా ఉండాలి, సంస్థాగతంగా బాగుండాలి. ఫీల్డ్‌లో పని చేసిన వారికి పదవులు ఇవ్వటం వల్ల మహానాడుకు ఊపు వచ్చింది. కార్యకర్తల్లో కసి కనిపిస్తోంది..అని మంత్రి లోకేశ్ తెలిపారు.

# వల్లభనేని వంశీకి హైకోర్టు షాక్..!



**అమరావతి,:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కు హైకోర్టులో షాక్ తగిలినట్టు అయ్యింది.. వల్లభనేని వంశీ దాఖలుచేసిన హౌస్ మోషన్ పిటిషన్ పై అత్యవసర విచారణకు నిరాకరించింది ఆంధ్రప్రదేశ్ హైకోర్టు.. వంశీ హౌస్ మోషన్ పిటిషన్‌పై వచ్చే గురువారం విచారణ చేపడతామని ఈ సందర్భంగా చెప్పింది న్యాయస్థానం.. ఇక, అనారోగ్యంతో బాధ పడుతున్న తనకు మధ్యంతర బెయిల్ ఇస్తే చికిత్స చేయించుంకుంటానంటూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై కూడా వచ్చే గురువారం విచారణ చేయనున్నట్టు హైకోర్టు వెకేషన్ బెంచ్ పేర్కొంది.. మరోవైపు, వల్లభనేని వంశీ మోహన్ కస్టడీ పిటిషన్ పై విచారణ రేపటికి వాయిదా వేసింది నూజివీడు కోర్టు.. నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులో వల్లభనేని వంశీని రెండోసారి కస్టడీకి ఇవ్వాలని కోరుతూ పోలీసులు నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే కాగా.. దీనిపై విచారణను రేపటికి వాయిదా వేసిన నూజివీడు కోర్టు.. ఇక, వంశీ ప్రధాన అనుచరుడు ఓలుపల్లి రంగాకు బెయిల్ మంజూరు చేసింది విజయవాడ జిల్లా కోర్టు.. తేలప్రోలులో స్థలం కబ్జా చేసిన కేసులో రంగాకీ బెయిల్ ఇచ్చింది.. అయినా వేరే కేసుల్లో రిమాండ్ లో రంగా ఉండటంతో జైలులోనే ఉండాల్సిన పరిస్థితి..

## 1947లోనే ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాల్సింది..

# సర్దార్ పటేల్ సలహాను పాటించలేదు..



**న్యూఢిల్లీ,:** దేశ విభజన జరిగిన 1947లో తొలి ఉగ్రవాద దాడిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిందని, ఇప్పటికీ భారత్ ఈ ఉగ్రవాద వికృతరూపాన్ని అనుభవిస్తోందని గుజరాత్‌లో జరిగిన ఓ సభలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సలహాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మోడీ ఆరోపించారు. ''1947లో భారత్ మూడు ముక్కలైంది. అదే రాత్రి గడ్డపై మొదటి కాశ్మీర్ గడ్డపై మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. ఇండియాలోని ఒక భాగాన్ని పాకిస్తాన్ 'ముజాహిదీన్' పేరుతో బలవంతంగా ఆక్రమించింది. ఆ రోజే, ముజాహిదీన్లు అని పిలవబడే వారిని మృత్యు కూపంలో పడవేసి ఉండాల్సింది'' అని మోడీ అన్నారు. ''పీఓకేని తీసుకునే వరకు సైన్యం ఆగకూడదని పటేల్ కోరుకున్నారు. కానీ సర్దార్ సాహిబ్ మాటలు పట్టించుకోలేదు'' అని చెప్పారు. ఈ ముజాహిదీన్ల రక్తపాతం గత75 ఏళ్లుగా కొనసాగుతోందని, పహల్గామ్ లో జరిగింది దీని రూపమే అని, భారత సైన్యం ప్రతీసారి పాకిస్తాన్‌ని ఓడించింది, భారత్‌పై గెలవలేమనే పాకిస్తాన్‌కి అర్థమైందని మోడీ అన్నారు. భారత్‌కి వ్యతిరేకంగా రాష్ట్రేతర శక్తులు నిర్వహిస్తున్నది ''ప్రాక్సీ యుద్ధం కాదు'' ఇది పాకిస్తాన్ బాగా ప్లాన్ చేసిన యుద్ధం అని ప్రధాని మోడీ అన్నారు. అయితే, దీనిపై కాంగ్రెస్ ధీటుగా స్పందించింది. ప్రధాని మోడీకి చరిత్ర గురించి తెలియదని 1947లో ఆర్ఎస్ఎస్ పటేల్‌ని విమర్శించారని, సర్దార్ పటేల్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ వంటి వారి దిష్టిబొమ్మల్ని తగులబెట్టారని ఖేరా అన్నారు.

## తెలంగాణకు వర్ష సూచన..

# రాబోయే నాలుగు రోజుల పాటు వానలే వానలు..



**హైదరాబాద్, :** తెలంగాణ రాష్ట్రానికి భారత వాతావరణ కేంద్రం వర్ష సూచనలు జారీ చేసింది. రాబోయే నాలుగు రోజుల పాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే, ఉత్తర తెలంగాణ జిల్లాలకు భారీ వర్ష సూచనలు చేయగా పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. ఇక, నేడు తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొంది. నేడు పలు జిల్లాల్లో దాదాపు 12 సెంటీమీటర్లకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని చెప్పుకొచ్చింది. ఇప్పటికే తెలంగాణలోకి నైరుతి రుతుపవనాల ఎంట్రీ ఇవ్వడంతో చురుకుగా కదులుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. అయితే, హైదరాబాద్ లో భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బైటకు రావొద్దని, మ్యాన్ హోళ్లు, నాలాల దగ్గర అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షం పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు పలు సూచనలు జారీ చేశారు.

# గుబుల్లో గురుకులం




రేపటి భావిభారత పౌరులకు విద్యానిలయాలుగా ఉండాల్సిన గురుకులాలు సమస్యల వలయాలుగా మారాయి. చదువు సంగతి దేవు డెరుగు.. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. తాజాగా సంక్షేమ గురుకులాలకు అద్దె బకాయిల అంశం గుబులు పుట్టిస్తోంది. వాస్తవానికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందు తెలంగాణలో 201 గురుకులాలే ఉన్నాయి. ఆ తరువాతే 700లకు పైగా కొత్త గురుకుల విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయి. తొలుత పాఠశాల స్థాయి వరకే కొనసాగిన ఈ విద్యా సంస్థలు క్రమంగా జూనియర్ కాలేజీ స్థాయికి అప్‌గ్రేడ్ అయ్యాయి. అయితే కేసీఆర్ ప్రభుత్వం శాశ్వత భవనాల దిశగా చర్యలు తీసుకోకుండా అద్దె భవనాల్లోనే ప్రారంభించారు. ఈ కారణంగానే ఒకచోట ఉండాల్సిన గురుకుల పాఠశాల ఆ పేరుతో మరో ప్రాంతంలో ఉంటోంది. ఏండ్లు గడుస్తున్నా వీటికి శాశ్వత భవనాలను ప్రభుత్వం మంజూరు చేయకపోవడం మరోవైపు భవనాల యజమానులతో కుదుర్చుకున్న ఒప్పందాల గడువు ముగి యడంతో వాటిని ఎప్పుటి కప్పుడు ఇతర ప్రాంతాలకు తరలిం చాల్సి వస్తోంది. ఇప్పటికే పన్నెండు గురుకుల కాలేజీలను మూసివేయ నున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో ఇప్పటికే 63 గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లకు యజ మానులు కరాఖండిగా ఖాళీ చేయాల్సిందే అని తేల్చి చెప్పారు. ప్రభుత్వ బకాయిలు పెద్దయెత్తున పేరుకు పోవడం, ప్రయివేటుకు ఇచ్చుకుంటే నెలా నెలా అద్దె టంచన్‌గా వసూలు చేసుకోవచ్చని యజమానులు భావించే పరిస్థితి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1022 గురుకులాల్లో లక్షలాది మంది విద్యార్థులు ఉన్నారు. ఇప్పుడు ఆయా గురుకులాలకు శాశ్వత భవ నాలను నిర్మించి, మౌలికవసతులను అందుబాటులోకి తీసుకురావడంతోపాటు, డిమాండ్ ఉన్న చోట మరిన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కొత్తవాటి ఊసెత్తెడం లేదు. ప్రస్తుతం కొన్ని చోట్ల ఉన్న గురుకు లాలనే 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల స్కూల్స్' పేరిట ఒకే సముదాయంలో నిర్మించేందుకు పూనుకున్నది. అవి ఎక్కడెక్కడ ఏర్పాటు చేస్తున్నారో ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ ఆ స్కూళ్లకు సంబంధించి మార్గదర్శ కాలను మాత్రం విడుదల చేయ లేదు. దీంతో ఈ విద్యాసంవత్సరం సైతం విద్యార్థులు సమస్యలతో సావాసం తప్పదన్నట్టు ఉంది పరిస్థితి. వసతి గృహాల్లో ఎక్కడ చూసినా అపరిశుభ్రత, భోజ నంలో నాణ్యత లేకుండా పోయింది. ప్రహరీలు, సరిపడా మరుగు దొడ్లు, స్నానపు గదులు లేకపోవడం వంటి విద్యార్థులకు నిత్యకృత్యంగా మారి పోయాయి. ఇక అద్దె భవనాల్లో ఉన్న గురుకులాల్లో సమస్యలు అన్నీ ఇన్నీ కావు. కనీస సౌకర్యాలు లేవంటూ విద్యార్థులు చదువుకు దూరమవుతున్న దుస్థితి. ప్రభుత్వమైతే, పేద విద్యార్థులకు మంచి విద్య అందించడానికి అండగా ఉంటూ ఉచిత విద్య, వసతి భోజనం అందిస్తూ వారి విద్యా వికాసానికి తోడ్పాటును, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనూ అందిస్తున్నామని గొప్పలు చెబుతోంది. కానీ మాటలకు ఆచరణకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నది వాస్తవం. విరిగిన కిటికీలు, పగిలిన తలుపులు, చెత్తాచెదారం, పిచ్చిమొక్కలతో నిండిన పరిసరాలు, పాములు, తేళ్లు, విష పురుగులు, అపరి శుభ్రంగా మారిన టాయిలెట్లతో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అసలే రానుంది వర్షాకాలం. అన్నంలో పురుగులు రావడం, ఆహారం కల్తీ జరగడం, ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థతకు గురి కావడం.. ప్రాణాలు కోల్పోయిన ఘటనలు మనం చూశాం. హాస్టల్లోకి వన్యప్రాణులు వచ్చిన సందర్భాలనేకం. అద్దె భవనాల్లో సరైన మౌలిక వసతులు లేవు. ప్రధానంగా తాగునీరుతో పాటు వాడుక నీటికి సైతం కటకట ఉండడం, కనీసం స్నానాలు చేసేందుకు వీల్లేకపోవడంతో మరి ముఖ్యంగా విద్యార్థినులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. వీటిని శ్వాశతంగా పరిష్కరించకపోతే హాస్టల్ అంటే విద్యార్థులు గజగజా వణికే పరిస్థితి వస్తుంది. నిజానికి వేసవి సెలవుల్లో దాదాపు నెలన్నరపాటు వసతిగృహాలన్నీ మూసి ఉన్నా తిరిగి తెరిచే నాటికి వాటిని చక్కదిద్దాల్సిన సంక్షేమ శాఖలు ఏమాత్రం పట్టించుకోకపోవడమే ఇప్పుడు సమస్యగా మారింది. ఒకే భవనంలో రెండు మూడు హాస్టళ్లు ఉన్న పరిస్థితి. కాంగ్రెస్ ప్రభు త్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా విద్యాశాఖ చూస్తున్నా గురుకులాలు ఇలాంటి దుస్థితిలో ఉండటం శోచనీయం. మెస్ చార్జీల పెంపు, హాస్టళ్లకు ప్రత్యేక నిధుల కేటాయింపు చేసి అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటికి సొంత భవనాలు వెంటనే నిర్మించి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మాటలను ఆచరణలో నిరూపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ముందే రగిలిన ఎన్నికల వేడి




బీహార్ 18వ శాసనసభకు వచ్చే అక్టోబర్ -నవంబర్‌లో జరిగే ఎన్నికలకు ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమై అప్పుడే రణభేరి మ్రోగించాయి. భారత్‌లో 13.1 కోట్ల జనాభాతో రెండో పెద్ద రాష్ట్రంగా ఉన్న బీహార్‌లో సామాజిక న్యాయం, కులాల ప్రభావం అధికం. ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాద స్థావరాల విధ్వంసానికి దాడులు జరిపిన తర్వాత నేరుగా బీహార్‌కు వచ్చి మధుబని బహిరంగసభలో ప్రసంగించారు. మళ్ళీ ఈ నెల 29-, 30వ తేదీలలో బీహార్‌లో పర్యటించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. దీనిని శాసనసభ ఎన్నికలకు ప్రధాని మోడీ ఎంతో ప్రాధాన్యం ఇస్తున్న సంగతి స్పష్టమవుతోంది. ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ కూడా శాసనసభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని సంప్రదాయంగా మద్దతు ఇచ్చే యాదవ, ముస్లిం వర్గాలనేగాక మహిళలు, వ్యాపారులు, అత్యంత వెనుకబడిన వర్గాలను మహా కూటమి వైపు ఆకట్టుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల పాట్నాలో ఆర్‌జెడి ఇబిసి విభాగం ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రసంగిస్తూ నితీశ్ కుమార్ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ పాలనలో అత్యంత వెనుకబడిన కులాల వారెవరూ బాగుపడలేదని, బాగుపపడింది కుటుంబమేనని నిప్పులు చెరిగారు. ఇబిసిలు బాగుపడాలి అంటే మహాకూటమిని అధికారంలోకి తెచ్చి తేజస్వి యాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని వక్తలు పిలుపు ఇచ్చా రు. ఇబిసిలకు భద్రత, గౌరవం, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, నేరాల నుండి, నేరస్థుల నుండి రక్షణ కల్పిస్తామని, అవమా నించిన వారిని కఠినంగా శిక్షిస్తామని తేజస్వి హామీ ఇచ్చారు. తన తండ్రి లాలూప్రసాద్ యాదవ్ ఆటవిక పాలన సాగించారని, శాంతి భద్రతలు లేవనే విమర్శలను తిప్పికొడుతూ సామాజిక న్యాయం జరిగింది ఆర్‌జెడి పాలనలోనేనని తేజస్వి గుర్తుచేశారు. ఆర్‌జెడికి దూరంగా ఉన్న అగ్రవర్ణాలను కూడా ఆకట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఏప్రిల్ నెలాఖరున పాట్నాలో వైశ్యుల భారీ ర్యాలీ నిర్వహించారు. 16వ శతాబ్దినాటి వైశ్య ప్రముఖనేత భామాషా జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించి తేజస్వి వైశ్యులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. వైశ్యులు ఎంతో పరిశ్రమించి ఎన్నో సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ బీహార్ పురోభివృద్ధికి తోడ్పడుతున్నారని తేజస్వి కొనియాడారు. 2022 ఆగస్టు నుండి 2024 ఆగస్టు వరకు తాను బీహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నపుడు రూ. 50 వేల కోట్ల కొత్త పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని తేజస్వి గుర్తు చేశారు. 2020 శాసన సభ ఎన్నికల్లో హోరాహోరీగా తలపడినా బిసిలు అధికంగా ఉన్న 15 స్థానాలను ఆర్‌జెడి కోల్పోయింది. అందుకే సంప్రదాయ ఓటర్లు గాక ఇతర సామాజిక వర్గాల మద్దతును కూడగట్టుకుంటేనే విజయం సాధ్యమనే వాస్తవాన్ని గుర్తించి తేజస్వి ఇబిసిలు, అగ్రవర్ణాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీనివల్ల ఆర్‌జెడికి ఓటు బ్యాంకుగా ఉన్న యాదవ ముస్లిం వర్గాల్లో అసంతృప్తి రేగుతుందేమో ననే ఆందోళన పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అదీగాక తేజస్వి మొదట మహాకూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్ తదితర పార్టీల మధ్య ఈ అంశాలపైనేగాక సీట్ల పంపిణీలో ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంది. బీహార్‌లో అంత బలం లేని కాంగ్రెస్ పార్టీ పట్టుపట్టి 70 స్థానాలు తీసుకుని వాటిలో కేవలం 19 స్థానాల్లో గెలుపొందిన ది. కాగా సిపిఎంఎల్ పార్టీ 19 స్థానాల్లో పోటీచేసి 12 స్థానాలు గెలిచి సత్తా చాటింది. ఒకప్పుడు బీహార్‌లో గణనీయంగా బలం కలిగిన సిపిఐ ప్రాభవం కోల్పోయినా 2 స్థానాలు, సిపిఎం 2 స్థానాలు, ఒక స్వతంత్రుడు గెలిచారు. గత ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమిలో ఉండి 13 స్థానాలకు పోటీ చేసిన వికాస్ శీలు ఇన్ సాన పార్టీ ఈసారి మహా కూటమిలో చేరినందున ఆ పార్టీకి నాలుగైదు స్థానాలు అయినా ఇవ్వక తప్పదు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాలను 50కి తగ్గించు కోవాలని ఒప్పించడం తేజస్వికి సవాలే. 2020 ఎన్నికలలో బిజెపి, జెడియు పార్టీలు ఎన్‌డిఎగా పోటీ చేసి 125 స్థానాలు గెలిచి మళ్ళీ నితీష్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మహా కూటమి 110 స్థానాలు గెలవగా అందులో 144 స్థానాలకు పోటీ చేసిన ఆర్‌జెడి 75 స్థానాలు గెలిచి తేజస్వి ప్రతిపక్ష నేతగా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎకు 37.26 శాతం ఓట్లు రాగా, మహా కూటమికి 37.23 శాతం ఓటు అంటే కేవలం 0.3 మాత్రమే తక్కువగా వచ్చాయి. బిజెపికి 19.46 శాతం, మజ్లిస్ పార్టీ ఉత్తర బీహార్ 'సీమాంచల్ ప్రాంతంలో పోటీ చేసి 5 స్థానాలు గెలిచి మహా కూటమిని దెబ్బతీసి ఎన్‌డిఎ గెలిచేలా చేసింది చిరాగ్ పా స్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ సొంతంగా 54 స్థానాల్లో బరిలోకి దిగి 25 స్థానాల్లో జెడియు గెలుపును దెబ్బ తీసింది. జెడియును తగ్గించడానికి ఇది కమలనాథులు పన్నిన కుతంత్రం అనే విమర్శలు గమనార్హం. అందుకే జెడియు స్థానాలు 43కు తగ్గాయి. ఇన్నాళ్లూ దూరంగా ఉన్న నితీశ్ కుమారుడు నిశాంత్ ఇప్పుడు తన తండ్రికి ముఖ్యమంత్రిగా మరో అవకాశం ఇవ్వాలని మోడీని కోరుతున్నారు. ఈసారి గెలిస్తే బిజెపికే ముఖ్యమంత్రి పదవి అని కొన్నాళ్లుగా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. నితీశ్ కుమార్‌కు కేంద్రంలో పదవి ఇచ్చి బిజెపి నేతకు సిఎం పదవి ఇస్తారని అంటున్నారు. అది నిజం కాకపోతే 35 యేళ్ళ తేజస్వి కి, 73 యేళ్ల నితీశ్ కు పోటీ జరిగితే బీహార్ ప్రజలు ఎవరిని గెలిపిస్తారు అనేది ఆసక్తికరంగా ఉంది. బీహార్ సామాజిక స్వరూ పాన్ని పరిశీలిస్తే అగ్రవర్ణాలు 16 శాతం కాగా, బిసిలు 27 శాతం, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, దళితులు దాదాపు 20 శాతం, ముస్లింలు 17 శాతం, యాదవ్‌లు 14 శాతం ఉన్నారు. బీహార్‌లో నెలకు 6 వేల కంటే ఆదాయం గలవారు 34 శాతం ఉన్నారు. చంద్రగుప్తుడు, అశోకుడు యేలిన మౌర్యసామ్రాజ్య వైభవం, గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు వంటి మహాత్ములు జన్మించిన పుణ్యభూమి, ఒకప్పుడు నలందా వంటి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు యెంతో వైభవంగా విల'సిల్లిన' చారిత్రక భూమి స్వాతంత్ర్యం లభించి 77 ఏళ్లు గడిచినా ఇంకా వెనుకబడి ఉండటం విచారకరం. అపార మానవ వనరుల వినియోగానికి కులమత ,ప్రాంతీయ ధోరణులు లేకుండా అభివృద్దే ఏకోన్ముఖంగా. నడిపే దక్షత గల నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యం.

# యువతే టార్గెట్‌గా 'సైబర్' రాకెట్



విదేశీ ఉద్యోగాల పేరున మోసాలు ఎన్నో సాగుతున్నాయి. ఈ ఉచ్చులోపడి వేలాది మంది విదేశాల్లో చిక్కుకుని నానాఅవస్థలు పడుతున్నారు. అక్కడ హింసలను భరించి వెట్టిచాకిరీ చేస్తున్నారు. ఇటువంటి సైబర్ బానిసత్వంలో బాధితులైన వారిని కేంద్ర ప్రభుత్వం రక్షించడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. అయినాసరే చాపకింద నీరులా ఈ సైబర్ బానిసత్వ రాకెట్ అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్, బ్యాంకాక్, మయన్మార్ వంటి దేశాల్లో సాగుతుండడం విశేషం. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగం వస్తుందని, ప్రతినెలా లక్ష రూపాయలు వస్తాయని ఏజెంట్లు ఆశ చూపించడంతో తెలంగాణకు చెందిన కొంతమంది యువకులు దగాపడ్డారు. మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగామారి బలవంతంగా సైబర్ వెట్టి చాకిరీకి గురవుతున్న 2000 మందికి ఇటీవల కేంద్రం చొరవతో విముక్తి లభించడం విశేషం. బాధితుల కథనం ప్రకారం ఏజెంట్లు ముంబై మీదుగా బ్యాంకాక్‌కు విమానంలో తరలించారు. అక్కడ నుంచి పొరుగుదేశాలకు అక్రమ రవాణా చేశారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లోని ఎన్ఆర్ఐలను లక్షంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు సాగించేలా వీరికి శిక్షణ ఇచ్చారు. సైబర్ క్రైమ్ శిక్షణకోసం భారతీయులను లావోస్‌కు పంపిన దాఖలాలు కూడా బయటపడ్డాయి. అంతర్జాతీయ సైబర్ బానిసత్వ రాకెట్‌లో ఇద్దరు ప్రధాన నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేయగలిగింది. ఈ ఇద్దరు నిందితుల్లో ఒకరు గుజరాత్‌కు చెందిన హితేష్ అర్జన సౌమ్య కాగా, మరొకరు హైదారాబాద్‌కు చెందిన కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్. కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్‌ను మే 19న కొల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. లుక్ అవుట్ నోటీస్ ప్రకారం లావోస్ నుండి వచ్చిన తరువాత అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. హితేష్ అర్జన సౌమ్యను ఢిల్లీలో అరెస్టు చేయగలిగారు. హోం మంత్రిత్వశాఖ సమన్వయంతో సైబర్ బానిసత్వానికి గురైన అనేక మంది బాధితులతో అతను ఇటీవల మయన్మార్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. కంబోడియా, మయన్మార్, లావోస్‌ల్లోని అక్రమ సైబర్ కాల్ సెంటర్ల నుంచి రక్షించబడిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడం గమనార్హం. బాధితుల్లో కొందరిని థాయ్‌లాండ్‌లో ఒక్కొక్కరిని 5000 డాలర్లకు అమ్మేయడం కూడా జరిగింది. తెలంగాణకులోని కొహెడ్‌కు చెందిన బాధితుడు తన అనుభవం చెబుతూ బ్యాంకాక్‌కు 200 కి.మీ దూరంలో మంచి జాబ్ ఉందని ఏజెంట్ నమ్మించాడని, తీరా అక్కడకు వెళ్లాక రోజుకు 16 గంటల పని అప్పచెప్పారని, పని చేయడానికి మొండికేయగా, అక్కడున్న చైనీయులు తన పాస్‌పోర్టు గుంజుకున్నారని, చివరకు అక్కడున్న ఆర్మీ వాళ్లకు తాము దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించగా జైలు పాలయ్యానని వాపోయాడు. ఇదే విధమైన మోసంతో సుమారు ఐదు వేల మంది భారతీయులు కాంబోడియాకు వెళ్లి నానా అవస్థలు పడుతున్నారు. మోసగాళ్లు వీరిచే బలవంతంగా చట్టవ్యతిరేక సైబర్ నేరాలు చేయిస్తూ స్వదేశంలోని భారతీయుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. కాంబోడియా వేదికగా జరుగుతున్న ఈ స్కామ్‌లో బాధితులను బలవంతంగా దింపుతున్నారు. తాము కేంద్ర ప్రభుత్వ అధికారులుగా నటించి వారిచే సైబర్ నేరాలు చేయిస్తున్నారు. మహిళల పేర్లు, నకిలీ ఫోటోలతో తమతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలు ఓపెన్ చేయించి ఈ వ్యవహారాలు నడిపిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. రోజూ టార్గెట్లు విధించేవారని, అవి నెరవేర్చని వారికి భోజనం కూడా పెట్టేవారు కాదని చెప్పుకొచ్చారు. ఫేస్‌బుక్‌తోపాటు వివిధ డేటింగ్ యాప్‌ల్లో మహిళలవలే తమతో నటింపచేస్తూ భారతీయులను నమ్మిస్తున్నారని, వారి నుంచి క్రిప్టో పెట్టుబడుల పేరిట డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. కాంబోడియాలో ఈ విధంగా దాదాపు 5 వేల మంది భారతీయ నిరుద్యోగులు చిక్కుకున్నారని దర్యాప్తు సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదే విధంగా మయన్మార్‌లో సైబర్ క్రైమ్ రాకెట్ సాగుతోంది. బాధితులను సోషల్ మీడియా ద్వారా సంప్రదించి థాయిలాండ్, ఇతర తూర్పు ఆసియా దేశాలకు ఉద్యోగాల పేరిట పంపుతున్నారు. పర్యాటక వీసాలపై ఏజెంట్లు మయన్మార్ సరిహద్దుల వరకు తీసుకెళ్తున్నారు. అక్కడనుంచి పడవల్లో నదులు దాటించి చివరికి సాయుధ తిరుగుబాటు దారుల నియంత్రణలో ఉన్న ప్రాంతాల్లో దింపుతున్నారు. అక్కడనుంచి బాధితులకు తీరని నరకయాతన సాగుతోంది. పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని బందీలుగా ఉంచుతున్నారు. చెప్పినపని చేయకుంటూ అవయవాలను తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ఈ విధంగా మయన్మార్ సైబర్ క్రైమ ఇరుక్కున్న 60 మంది భారతీయులను మహారాష్ట్ర పోలీస్ సైబర్ విభాగం రక్షించగలిగింది. ఈ కేసుకు సంబంధించి ఒక విదేశీయుడితో సహా ఐదుగురు ఏజెంట్లను అరెస్ట్ చేసింది. ఇదిలా ఉండగా ఉత్తరాది కేంద్రంగా సైబర్ నేరాలు చేసే సూత్రధారులకు సహాయం చేసే పాత్రధారులు హైదరాబాద్ నగరంలో కూడా ఉంటున్నారు. బోగస్ వివరాలతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఇవ్వడం ద్వారా సహకరిస్తూ కమీషన్లు తీసుకుంటున్నారు. వర్క్ ఫ్రమ్‌హోమ్ అన్న పేరుతో స్కామ్ నడుస్తుండడం ఇటీవలనే బయటపడింది. ఇందులో ప్రధాన పాత్ర వహించిన నలుగురిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వర్క్ ఫ్రం హోమ్ ఉద్యోగం ద్వారా రోజుకు రూ. 17 వేల నుంచి రూ. 18 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటోందని నమ్మిస్తున్నారు. అంతేకాదు తమ వద్ద కొన్ని స్కీమ్‌లు ఉన్నాయని పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని నమ్మిస్తున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com